





బ్రహ్మోత్సవాలకు టెండర్లు

ప్రజాశక్తి-కోవూరు: బుచ్చిరెడ్డిపాలెం వెలసి ఉన్న మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానం వారు 2024 బ్రహ్మోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేయు నిమిత్తం మంగళవారం దేవస్థానం కార్యాలయంలో దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి గిరి కృష్ణ సమక్షంలో సీల్ టెండర్లు నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రామా స్టేజ్ నిర్మించుట కళ్యాణ్ స్టేజి క్లాత్ పందిరి ఏర్పాటు గాను డి బాలాజీ సింగ్, బుచ్చిరెడ్డిపాలెం రూ. 64999/- , బ్యారికేడ్స్ గాను శ్రీ ఎస్ నవీన్, జొన్నవాడ వారు రూ. 13800/- ప్రాకార మండపం చుట్టూ క్లాత్ పందిరి బిట్టు ఒకటికి గాను వినాయక హైలెట్స్ అండ్ లైటింగ్, దువ్వూరు వారు రూ.288/-, షామియా నాలు వంట పాత్రలు హైరర్స్ సరఫరా గాను కె.మల్లికార్జున జొన్నవాడ వారు రూ. 18499/-, విద్యుత్ దీపాలంకరణ గాను వినాయక హైలెట్స్ అండ్ లైటింగ్, దువ్వూరు వారు రూ.274500/-, ఫొటోలు వీడియోలు తీయట గాను డి.హరి ప్రసాద్, కాగులపాడు వారు రూ.70,000/- లుగా తక్కువ టెండర్ కోట్ చేసి ఉన్నారు. ఈ సీల్డ్ టెండర్ లో దేవస్థాన సిబ్బంది, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి

భారీ పోలింగ్ దేనికి సంకేతం..!

2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ పోలింగ్ జరిగింది. మంగళవాం రాత్రి 10 గంటల వరకు ఈవిఎంలు స్ట్రాంగ్ రూమ్‌కు వస్తున్నానే ఉన్నాయి. ఉదయగిరి, కందుకూరులో ఈవిఎంలు ఆలస్యంగా నగరంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీకు తీసుకొచ్చారు. జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి మంగళవారం అర్ధరాత్రి వరకు స్ట్రాంగ్‌రూమ్ వద్దేనే ఉన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల ఈవిఎంలు వచ్చిన తరువాత వాటిని రూమ్‌లో భద్రపరిచి , రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశారు. జిల్లా వ్యాపితంగా 80 శాతం పోలింగ్ జరిగింది. కొన్ని బూత్‌లో 90 నుంచి 98 శాతం పోలింగ్ జరిగింది. నెల్లూరు నగరంలో ఓటర్లు చైతన్యం కనిపించింది. 71.72 శాతం పోలింగ్ జరిగింది. నెల్లూరు రూరల్‌లో 69.39 శాతం నమోదయ్యింది. ఇది రికార్డు పోలింగ్‌గా అధికారులు చెబుతున్నారు. పోలింగ్ శాతం పూర్తి వివరాలు ఉదయగిరి వివరాలు అందాల్సి ఉంది.

..జిల్లాలో 80 శాతం పోలింగ్?
..సోమవారం రాత్రి 12గంటల వరకు నిర్వహణ
..ఉదయగిరి, కందుకూరు ఈవిఎంల ఆలస్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు చైతన్యం ప్రదర్శించారు. నెల్లూరు నగరంలో సగం మంది కూడా ఓట్లకు రాని వారు ఈ ధపా 70 నుంచి 71 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు నగరంతోపాటు, ఇతర నియోజకవర్గాల్లో రాత్రి పొద్దుపోయిన వరకు ఓట్లు వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భారీగా ఓట్లు వేశారు. కావలి నియోజకవర్గంలో కొన్ని బూత్‌లలో 95 నుంచి 98 శాతం వరకు ఓట్లు వేశారు. ఉదయగిరి, కందుకూరుకు చెందిన ఈవిఎంలు రాత్రి 10 గంటలకు ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీకు చేరుకున్నాయి. ఉదయం నుంచి పార్లమెంట్, అసెంబ్లీలకు చెందిన ఈవిఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచి, ఎన్నికల అధికారి, పరిశీలకులు, రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశారు. రాత్రి పొద్దుపోయినా అధికారులు మీడియాకు పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వలేకపోయారు. భారీగా పోలై ఓట్లలో ఎవరు వాట ఎంత అటూ పెద్దఎత్తున రాజకీయపార్టీలు లెక్కలు కట్టారు. కొందరు భారీగా బెట్టింగ్‌లకు సిద్ధమయ్యారు. టిడిపి, వైసిపి నేతలు

వ.స.	నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైనవి	శాతం
1.	కందుకూరు	228913	203637	88.96
2.	ఆత్మకూరు	215401	17982	83.49
3.	నెల్లూరు సిటి	239544	171763	71.72
4.	కావలి	238553	198066	83.03
5.	కోవూరు	267403	211979	79.29
6.	నెల్లూరు రూరల్	280948	190000	69.39
7.	సర్వేపల్లి	232011	194610	83.88
8.	ఉదయగిరి	241861	-	83.64
	మొత్తం :	20,61,822		80



స్ట్రాంగ్ రూమ్‌కు సీలు వేస్తున్న కలెక్టర్

కొందరు సంబరాలు చేసుకున్నారు. కందుకూరులో అత్యధికంగా పోలింగ్ జరిగింది. మొత్తం 228913 ఓట్లల్లో 203637 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 101233, స్త్రీలు 102394 మంది ఉన్నారు. భారీగా 88.96 శాతం పోలింగ్ జరిగింది. జిల్లాలో ఇదే అత్యధిక ఓట్లు శాతం, నెల్లూరు నగరంలో భిన్నమైన పరిస్థితులు కనిపించాయి. మొత్తం 239544 ఓట్లు కాగ అందులో 171763 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 84423, స్త్రీలు 87314 శాతం నమోదైయింది. మొత్తం 71.72 శాతం నగర ఓటర్లు చైతన్యంతో ఓట్లు వేసినట్లు కనిపించింది. ఆత్మకూరు నియోజకవర్గంలో మొత్తం 215401 ఓట్లు ఉండగా, అందులో 179.829 ఓట్లు పోలైయ్యాయి. ఇందులో పురుషులు 88854. స్త్రీ 90974 మంది ఉన్నారు 83.49 శాతం నమోదైయింది. కావలి నియోజకవర్గంలో మొత్తం 238553 ఓట్లు ఉండగా, అందులో 1.98.066 ఓట్లు పోలైయ్యాయి. పురుషులు 97.916 మంది, స్త్రీలు 100140 మంది ఉన్నారు. 83.03 శాతం నమోదైయింది. కోవూరు నియోజకవర్గంలో మొత్తం ఓట్లు2.67.403 ఓట్లు ఉండగా, అందులో 2.11.979 ఓట్లు పోలయ్యాయి. 79.29 శాతం నమోదైయింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మొత్తం 280948 ఓట్లు ఉండగా అందులో 1,92,000 పోలైయ్యాయి. 69.39 శాతం నమోదైయింది . సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 222011 ఓట్లు ఉండగా, అందులో 194610 పోలయ్యాయి. ఇందులో పురుషులు 95,792, స్త్రీలు 98,810 మంది, మొత్తం 83.88 శాతం నమోదైయింది. ఉదయగిరి నియోజకవర్గ సమాచారం రాత్రి 11 గంటల వరకు వెలువడలేదు. ఈ ఓట్లు శాతం పట్టి రాజకీయ పార్టీలు తమ లెక్కలు తాము వేసుకుంటున్నారు.



మాట్లాడుతున్న పర్యవేక్షణా ధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు

నేటి నుంచి ఇంటర్ అడ్మిషన్ల ప్రారంభం..

-జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

2024-25విద్యాసంవత్సరానికి జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం తొలిదశ ప్రవేశానికి ఈనెల 15 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని ఇంటర్మీడియట్ బోర్డు నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈనెల 15 నుంచి 21 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, తొలిదశ అడ్మిషన్లను 22 నుంచి జూన్ 1వతేదీ వరకు చేపట్టా లన్నారు.మొదటి, రెండవ సంవత్సరం తరగతులు జూన్ 1వ తేదీ నుండి నిర్వహించా లన్నారు.రెండవ దశ అడ్మిషన్లను జూన్ 10వ తేదీ నుంచి ప్రారంభించి, జూలై 1వ తేదీ వరకు కొనసాగించాలన్నారు.

తప్పక నిబంధనలు పాటించాలి..

అడ్మిషన్ల విధానంలో కచ్చితంగా రిజర్వేషన్లు పాటించాలని మంజూరుకు మించి అదనంగా ఏ కళాశాల కూడా ప్రవేశాలు చేపట్టకూడదని మొత్తం సీట్లలో 3వ వంతు సీట్లను బాలికలకు కేటాయించాలన్నారు.


ప్రయివేట్ కళాశాలలో ప్రతి సెక్షన్‌కి 88కి మించి అడ్మిషన్లు చేయకూడదని,వీటిలో ఎస్‌సిలకు13 సీట్లు, ఎస్‌టిలకు 6, బీసీలకు 25, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు 03 ఎన్‌సిసి, ఆటలు, ప్రణాళికేతర అంశాలకు 4 ,ఎక్స్ సర్వీస్ మెన్, రక్షణ సిబ్బంది పిల్లలకు 3, ఓపెన్ కాంపిటేషన్ అభ్యర్థులకు 25 సీట్లు కేటాయించాలన్నారు.ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న మార్కుల జాబితాల ఆధారంగా విద్యార్థులకు తాత్కాలికంగా ప్రవేశాలు కల్పించాలని ఆ తరువాత ఒరిజినల్ లేదా డిజిలాకర్ ద్వారా విడుదల చేసిన సర్టిఫికెట్లు, టిసిల ఆధారంగా ఆ ప్రవేశాన్ని నిర్ధారణ చేయాలన్నారు.జిల్లాలోని జూనియర్ కళాశాలల సమాచారానికి 0861-2320312 ను సంప్రదించాలని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు.

ఆకాశాన్నంటిన పశుగ్రాసం ధరలు..

..అవస్థల్లో రైతులు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలో పాలు ఇచ్చే ఆవు గేదెలు తినే పశుగ్రాసం ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటు తున్నాయి సరైన వర్షాలు లేకపోవడం వల్ల పంటలు సరిగా పండకపోవడంతో వరికి భారీ గిరాకీ పెరిగింది. గతంతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా వరిగడ్డి చాలా కొరతగా ఉంది. పశువుల పోషకదారులు అధిక రేట్లు పెట్టి ఎండు గడ్డి కొనుగోలు చేస్తున్నారు జిల్లాలోని అన్ని గ్రామాలలో పశువులు మేపుకునేందుకు బీడు భూములు ఎక్కువగా లేకపోవడంతో వరిగడ్డి వేరువేరు ప్రాంతాల నుంచి కట్ట రూ.80 నుంచి 100 రూపాయలు కొనుగోలు చేసి ఇంటికి వచ్చేసరికి రూ.120 నుంచి రూ.150 మధ్యలో రేటు పడుతుంది. దీంతో వశుపోషణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరిగడ్డి డిమాండ్ పెరిగి అధిక రేట్లకు దారి తీసినందువల్ల గేదెలను మేపుకొని జీవనం సాగించే వారి పరిస్థితి మరి దారుణంగా మారింది. ఇది ఇలాగే సాగితే పశు



పోషణ చాలా కష్టంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. పసువు పోషణదారులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం రాకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం పశుపోషణల దారులను ఆదుకోవాలని కోరుతున్నారు.

రెండు బైక్‌లు ఢీ-యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - లింగసముద్రం

రెండు మోటార్ బైకులు ఢీకొనడంతో వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈసంఘటన మండలంలోని రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. మొగిలిచర్ల గ్రామానికి చెందిన నాగినేని వేణుగోపాల్ (20) మరో వ్యక్తితో కలిసి తాతహోటల్ నుంచి మొగిలిచర్ల వెళుతున్నాడు. కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి చెందిన ఇరువురు యువకులు మొగిలిచర్ల నుంచి వస్తున్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు గెస్ట్ హౌస్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు బలంగా ఢీకొనడంతో వేణుగోపాల్‌కి తలపై బలంగా తగలడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.గాయపడిన మరో ఇద్దరిని ఆటోలో లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకి తీసుకువచ్చి చికిత్స అందించారు. ఈ విషయం తెలుసుకున్న లింగసముద్రం ఎస్ఐ బాజీబాబు ఘటన స్థలాన్ని పరిశీలించి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అప్పటికే మతి చెందిన వేణుగోపాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.వేణుగోపాల్ చిన్న వయసులోనే తండ్రి చనిపోయాడు.చేతికంది వచ్చిన కొడుకు చనిపోవడంతో మృతుడు తల్లి, ఆస్పత్రి వద్ద కన్నీటి పర్యంతమైంది. మొగిలిచర్ల గ్రామం నుంచి బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి చేరుకున్నారు.





మెడికవర్‌లో ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

ఊపిరితిత్తుల నుంచి చీము కారుతూ ప్రాణాపాయ స్థితిలో వైద్యచికిత్సల నిమిత్తం మెడికవర్ ఆస్పత్రికి వచ్చిన సుభాషిణి అమ్మాయికి మెడికవర్ కన్సల్టెంట్ క్లినికల్ ఇంటర్నల్ పల్మనాలజిస్ట్ డాక్టరు కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి (లంగ్ ఆప్సస్, హైడ్రోటిక్ సిస్టె) అనారోగ్యంతో బాధపడుతున్నట్లు నిర్ధారించి ఊపిరితిత్తులకు విజయవంతంగా సర్జరీ నిర్వహించారు. మంగళవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సర్జరీకి సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో చికిత్సల నిమిత్తం పలు వైద్యశాలలకు వెళ్లినప్పటికీ పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు చెన్నయ్, హైదరాబాదు ప్రాంతాలకు వెళ్లి అక్కడ ఉన్న వైద్యశాలలో శస్త్ర చికిత్సలు నిర్వహించుకోవాలని సూచించారన్నారు. ఈ క్రమంలో మెడికవర్ వైద్యశాలకు వైద్యచికిత్సల నిమిత్తం రావడంతో పరీక్షలు నిర్వహించిన తాము మెడికవర్ హాస్పిటల్స్ లోనే ఉన్న ఆధునిక వైద్య పరికరాలతో సర్జరీ చేయొచ్చని నిర్ధారించుకొని బాధితురాలి కుటుంబ సభ్యులకు తెలియజేశామన్నారు. ఊపిరితిత్తుల అనారోగ్యంతో బాధపడుతున్న అమ్మాయి కుటుంబ సభ్యుల అంగీకారంతో తమ హాస్పిటల్ లోనే విజయవంతంగా ఊపిరితిత్తులకు సర్జరీ చేశామన్నారు. సర్జరీ తర్వాత బాధితురాలు పూర్తి స్థాయిలో కోలుకోని సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషకరంగా ఉందన్నారు. జిల్లా ప్రజలకు ఎటువంటి వ్యాధి వచ్చిన ప్రాథమిక దశలోనే డాక్టర్ వద్దకు వచ్చి తగిన పరీక్షలు నిర్వహించుకుంటే మెడికవర్ ఆసుపత్రిలో ఉన్న అధునాతన వైద్య పరికరాల తో ఎటువంటి వ్యాధికైనా చికిత్స లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్ హెడ్ ఆఫ్ ది క్రిటికల్ కేర్ డిపార్ట్మెంట్ డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ 26 ఏళ్ల వయస్సు కలిగిన సుభాషిణి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ రావడం, కేసు విన్న తర్వాత ఎంతో ఆసక్తికరంగా ఉండడంతో తాను కూడా రోగి పట్ల శ్రద్ధ తీసుకొని ఆమెకి స్వస్థత చేకూర్చామన్నారు. సందర్భంగా సుభాషిణి తల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ తమ బిడ్డ ఊపిరితిత్తుల నుండి చీము కారుతూ ప్రాణాపాయ స్థితిలో మెడికవర్ హాస్పిటల్ కి రావడం జరిగిందన్నారు. ముందుగా ఇతర ఆసుపత్రులలో డాక్టర్ల వద్దకు వెళ్లినప్పుడు నెల్లూరులో కాకుండా చెన్నయ్‌లోని ఆసుపత్రులకు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. మెడికవర్ హాస్పిటల్ లో ఆధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయని తెలుసుకొని తాము ఇక్కడికి రావడం , ఎమర్జెన్సీ విభాగం నుండి వెంటనే డాక్టర్ కౌశిక్ రెడ్డి తెలియజేయడం, ఆయన వచ్చి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తనను బాగా చూసుకున్నారని అందువల్ల త్వరగా కోలుకోగలిగానన్నారు. డాక్టర్లకు వైద్య సిబ్బందికి తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

కోవూరు ప్రజలకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని టిడిపి మండల కార్యదర్శి యద్దల పూడి నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోవూరు ప్రజలుఎండను సైతం లెక్క చేయక పెద్ద ఎత్తున తరలివచ్చి, క్యూ లైన్ లో బారులు తీరి,ఎంతో సమయం వేచి ఉండి ఓటు వేసిన సోదర సోదరీమణులకు, అవ్వతాతలకు కతజ్ఞతలు తెలిపారు.



గెలుపుపై ఎవరి ధీమా వారిదే

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నగర, రూరల్ నియోజకవర్గంలో విజయం మాది అంటే మాది అని టిడిపి, జనసేన, బిజెపి కూటమి, వైసిపిలకు చెందిన నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నగర, రూరల్ నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ శాతాన్ని పరిగణలోకి తీసుకోని ఆధిక్యత మా అభ్యర్థికి లభిస్తుందని వైసిపి నాయకులు, కాదు కాదు టిడిపి, జనసేన, బిజెపి కూటమికి చెందిన అభ్యర్థులకు లభిస్తుందని లెక్కలు వేస్తుకుంటున్నారు. టిడిపి నాయకులు ఏకంగా ముందస్తు విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహించుకోవడమే కాకుండా భాణాసంచా కాల్చడం, మిఠాయిలు పంచుకోవడం వంటివి చేసుకున్నారు. రూరల్ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ఆయా డివిజన్ల వారిగా పోల్ అయిన ఓటింగ్ శాతాన్ని బట్టి తప్పక విజయం వరిస్తుందంటూన్నారు. వైసిపి కంటే గతంలో రెండు సార్లు రూరల్ నియోజకవర్గంలో వారు పోల్ మేనేజ్మెంట్ కు సంబంధించి అనుభవం ఉన్న నేపథ్యంలో మూడోసారి కూడా అదే అనుభవంతో ఏ గ్రామంలో ఎలాంటి వ్యూహం పన్నా... ఓటర్లను పోలింగ్ బూత్ ల వరకు తీసుకొని వచ్చి ఎలా ఓటు వేయించాలి... నాయకులకు దిశా నిర్దేశం... టిడిపి శ్రేణులను ముందుకు నడిపించడం ఎన్నికల వ్యూహాలకు సంబంధించి పగడ్బందీ అడుగులు వేయడంలో సక్సెస్ అయ్యామంటున్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా 85 శాతం మంది ప్రజలు లబ్ధిపొందారని, టిడిపి నాయకులు రాష్ట్రంలో తిరిగి అధికారం చెజిక్కించుకోవాలన్న తపనతో నగదు, మద్యం విచ్చల విడిగా పంపిణీ చేశారని, అయినప్పటికి ప్రజలు వైసిపి వైపు మొగ్గు చూపారని రాష్ట్రంలో అధికారంలోకి వైసిపి ప్రభుత్వం తప్పనిసరిగా వస్తుందంటూ వైసిపి నాయకులు తమ కార్యాలయాల్లో సంబరాలు జరుపుకున్నారు. నగర నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఖలీల్ అహ్మద్ తప్పకుండా విజయం సాధించి తీరుతాడని, రూరల్ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటి చేసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజయం ఎప్పుడో ఖాయం అయిపోయిందని, గతంలో వైసిపి టికెట్ మీద ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది, అనంతరం పార్టీ ఫిరాయించి నమ్మక ద్రోహానికి పాల్పడిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి రూరల్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పితీరుతారంటూ వైసిపి నాయకులు సంబరాలు నిర్వహించుకుంటూన్నారు. అంతే కాకుండా గతం కంటే ఎక్కువ మెజార్టీ కైవసం చేసుకుంటామని పందాలు సైతం కడుతున్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చరిత్రలో ఊహించని విధంగా భారీ మెజారిటీ సాధిస్తున్నామని మీడియా ముందు పదే పదే చెప్పడం కూడా వారికి ఉన్న ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుంది. కూటమి తరపున నెల్లూరు సిటీలో పోటీ చేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయం తథ్యమని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. ఆ దిశగా వారు నగరంలో సంబరాలు సైతం నిర్వహించారు.

పెరిగిన చికెన్ ధరలు ..

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు తదితర ప్రాంతాలలో మంగళవారం చికెన్ ధరలు పెరగడంతో కొనుగోలుదారులు తగ్గుముఖం పట్టారు. చికెన్ ధరలు తగ్గినప్పుడు కొనుగోలుదారులు ఎక్కువగా ఉన్నారని ధరలు పెరిగినందువల్ల వ్యాపారాలు సజావుగా సాగడం లేదని చికెన్ దుకాణదారులు వాపోతున్నారు. కేజీ చికెన్ 280 స్కిన్లెస్ 300 రూపాయలు లెక్కన అమ్ముతున్నారు.



స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్న ఈవిఎంలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎం మెషిన్లు స్ట్రాంగ్ రూంలలో ప్రభుత్వం యంత్రాంగం భద్రపరిచింది. సోమవారం రాత్రి 10 గంటల వరకు కూడా కొన్ని చోట్ల పోలింగ్ నిర్వహించడం, ఓటింగ్ ప్రక్రియ పూర్తియినప్పటికీ సుదూర ప్రాంతాల నుంచి ఈవిఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించాల్సి ఉండటం, వాటిని తనిఖీ చేసి అనంతరం భద్రపరిచే కార్యక్రమం పూర్తయ్యే సరికి అర్ధరాత్రి దాటింది. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూములను నెల్లూరు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో అధికారులు ఏర్పాటు చేశారు. మంగళవారం తెల్లవారు జామున అన్నీ నియోజకవర్గాలకు సంభందించి ఈవిఎం మెషిన్లను పోలింగ్ సిబ్బంది పూర్తి స్థాయిలో ప్రియదర్శిని కళాశాలకు తీసుకురాగా, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వాటిని స్ట్రాంగ్ రూముల్లో ఉంచి సీల్ వేశారు. ఈ వ్యవహారం అంతా పూర్తయ్యే వరకు కలెక్టర్ హరి నారాయణన్ ప్రియదర్శిని కళాశాల వద్దే ఉన్నారు.


నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎం మెషిన్లను సిబ్బంది రాత్రి 11 గంటల ప్రాంతంలో తీసుకురాగా, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి, కోవూరు, కందుకూరు, సర్వేపల్లి నియోజకవర్గాలకు చెందిన ఈవిఎంలను ప్రియదర్శిని కళాశాలకు సిబ్బంది తీసుకువచ్చేలోగా అర్ధరాత్రి దాటింది. నియోజకవర్గాల వారీగా వాటిని వేరు వేరు గదుల్లో భద్రపరిచి, సీల్ వేశారు. కేంద్ర భద్రతా దళాలు వాటికి బందోబస్తుగా ఉన్నాయి. స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతరం పర్యవేక్షణకు సిసి టివి కెమరాలను కూడా అమర్చారు. అభ్యర్థులు ఎప్పుడైనా స్ట్రాంగ్ రూముల వద్దకు వెళ్లి సిసి టీవి కెమరాల్లో రికార్డు అయ్యే ఫుటేజీని పరిశీలించుకోవచ్చు. వచ్చే నెల 4వ తేదీనా జిల్లాలోని 8 నియోజకవర్గాల కౌంటింగ్ ప్రియదర్శిని కళాశాలలోనే నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు.

కూడికలు..తీసివేతలు..

-అందరి చూపు “సర్వేపల్లి”పైనే

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికల ప్రచారంలో హోరా హోరీగా తలపడిన ప్రధాన పార్టీల అభ్యర్థు లు ప్రస్తుతం మెజారిటీలపై అంచనాలు వేస్తున్నారు. తమకు అనుకూలమైన ఓట్లను కూడుకుంటూ, వ్యతిరేకమైన ఓట్లను తీసివేస్తూ మెజారిటీలపై తేలని లెక్కలతో అభ్యర్థులు, అనుచరులు తలమునకల వుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాలను పక్కనపెడితే ప్రత్యేకించి అందరి చూపులు సర్వేపల్లి నియోజకవర్గం పైనే ఉన్నాయి. ఎందుకంటే రాజకీయ ఉద్ధండులు, బద్ధ శత్రువులు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రె డ్డి మధ్య హోరా హోరీగా పోటీ నడిచింది కాబట్టి. దాంతో ఈ ఇద్దరు అభ్యర్థులతో పాటు కార్యకర్తల్లో కూడా ఫలితంపై టెన్షన్ పెరిగింది. ఈ నేపథ్యంలో గ్రామాల వారీగా లెక్కలు చూసుకుంటూ విజయంపై ఎవరి ధీమాలో వారున్నారు. మరోవైపు ప్రధాన పార్టీ అభ్యర్థుల తరపున కోట్లాది రూపాయల బెట్టింగ్ కాసిన వారు అభ్యర్థులను మించి ఉ త్కంఠగా ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎన్నికల ఫలితాలు సర్వత్రా అత్యంత ఆసక్తికరంగా, ఉ త్కంఠగా మారాయి. పోలింగ్ ప్రక్రియ ముగిసిన మరు నిమిషం నుంచి అటు అభ్యర్థులు, ఇటు కార్యకర్తలు వార్డులు, పల్లెల వారీగా ఫలితంపై అంచనాలు వేయడంలో నిమగ్నమయ్యారు. 2019 ఎన్నికల సమయంలో సర్వేపల్లి నియోజక వర్గం (తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు మండలాల్లో) మొత్తం 2.19 లక్షల ఓట్లు ఉండగా, 2024కు మరో 13 వేల ఓట్లు పెరిగి 2.32 లక్షలకు చేరాయి. 2019 ఎన్నికల్లో 80 శాతం వరకు ఓట్లు పోలుకాగా, 2024 ఎన్నికల్లో కూడా అదే శాతం (79శాతం) నమోదు కా వడం గమనార్హం. 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలోని మొత్తం 2.19 లక్షల ఓట్లకు గాను 97,272 ఓట్లు కాకాణి గోవర్ధన్ రెడ్డి (వైసీపీ) (51.37 శాతం), 83,299 ఓట్లు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (టీ డీపీ) (43.98 శాతం) వంతున మొత్తం 1,89,392 ఓట్లు (88.41 శా తం) పోలయ్యాయి. ఈ మేరకు సో మిరెడ్డి పై కాకాణి 13,973 ఓట్ల మె జారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయోనని సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గ్రామాల వారీగా నాయకులు, ఓ టర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు పంపిణీ చేసిన నగదు, చీరలు, దేవాలయాలు, చర్చిలకు, మసీదులకు అందజేసిన డబ్బు వాటి కారణంగా తమకు వచ్చే ఓట్లపై అంచనా వేస్తున్నారు టీడీపీ, వైసిపి నాయకులు. ఏదేమైనా 2024 ఎన్నికల్లో విజయం అటు మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డికి, ఇటు మంత్రి గోవర్ధన్ రెడ్డికి ప్రతిష్టా త్మకంగా మారడంతో గెలుపోటముల అవకాశాలపై లెక్కలు కడుతున్నారు.



ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు

తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ వర్గాల ప్రజలకు పేరుపేరునా ఇంటూరి నాగేశ్వరరావు ఓ ప్రకటనలో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.మీ అందరి సహకారంతో కందుకూరు నియోజకవర్గ అభివద్ధికి కృషి చేస్తానని, త్వరలో మిమ్మల్ని వ్యక్తిగతంగా కలుసుకొని ముందడుగు వేస్తానని తెలిపారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గం ప్రజలందరూ సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొని ఓటు వేసిన మీ అందరికీ పేరుపేరునా వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా జగనన్న పిలుపుమేరకు ప్రజాస్వామ్యం కోసం సహనంగా ఓపిగ్గా క్యూ లైన్ లో నిలబడి మీ పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకున్న మీ అందరికీ ముందుగా నా హదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని తెలిపారు.

కావలిలో81.83శాతం పోలింగ్

ప్రజాశక్తి-కావలి.: కావలి నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 81.83 శాతం పోలింగ్ జరిగింది. నియోజక వర్గంలో మొత్తం 2,35,565 ఓట్లు ఉండగా,1,98,107 ఓట్లు పోలయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు కేవలం 6.67. శాతం మాత్రమే పోలయ్యాయి.11 గంటలకు 16.7 శాతం మాత్రమే పోలు అయింది.దీంతో అధికారులకు, రాజకీయపార్టీ ల నాయకులు కంగారు పడ్డారు.మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ శాతం 34.75 శాతానికి చేరింది.3 గంటలకు అది 57.37 శాతానికి చేరింది.5గంటలకు 67.12శాతం ఓట్లు పోలయ్యాయి. 6గంటలకు 73.5 శాతానికిచేరుకున్నా, క్యూ లైన్ లలో వందలకొలది ఓటర్లు ఉన్నారు వారిని కూడా ఓటు వేయించే ప్రయత్నం చేశారు. రాత్రి 9 గంటలకు పైగా పోలింగ్ జరుగుతూనే ఉంది.ముగిసే సరికి అది 81.83 శాతం పోలైంది.



అధ్వానంగా తయారైన రోడ్డు

గుంతలమయంగా రహదారులు

- రాకపోకలకు అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

నందవరం క్రాస్ రోడ్ నుండి నందిపాడు వరకు పూర్తిగా దెబ్బతిని పోయింది. కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. దాంతో ఈ రహదారిలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. రోడ్డుకు ఇరు వైపులా మోకాలు లోతు గుంతలు ఉండటంతో రాత్రి సమయంలో వాహన చోదకులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా రహదారుల శాఖ, అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోక పోవడం శోచనీయం. నెల్లూరు నుండి నిత్యం పలు రకాల వాహనాలు ఉదయగిరి ప్రాంతానికి వెళుతుంటాయి. ఇలాగే రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటోవాలాలు ఈ రోడ్డుపై ప్రయాణం కొనసాగించాలంటే హడలిపోతున్నారు. కనీసం ఈ గుంతల్లో మట్టి కూడా పోసే పరిస్థితి లేకుండా పోయింది. మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా మారిపోయాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు కాకర్ల కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ ప్రజలకు ప్రశాంత వాతావరణంలో ఓటు వినియోగించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అభినందనలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండుటెండలను సైతం లెక్కచేయకుండా వృద్ధులు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. రాక్షసపాలన అంతం చేసేందుకు అధిక సంఖ్యలో ఎనలేని విధంగా ఓటర్లు పాల్గొనడం టిడిపి ఘనవిజయంతి నిదర్శనమన్నారు. ఎన్నడూ లేని విధంగా 83.64శాతం ఓట్లు వినియోగించుకోవడం ఉదయగిరి దుర్గంపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్ అనే తాను గెలవడం ఈ ఎన్నికలతో ప్రజలు నిర్ణయించాలని ధీమా వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకు నియోజకవర్గ ప్రజలకు ఆరించిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు ముఖ్యంగా యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



మాలేపాటి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

'మాలేపాటి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు జన్మదినం సందర్భంగా సోమవారం సాయంత్రం కావలిలోని వారి కార్యాలయం వద్ద టిడిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు రంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అనే నినాదాలు చేశారు. భారీ సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య సుబ్బానాయుడు భారీ కేకును కట్ చేసి వచ్చిన వారందరికీ పంచిపెట్టారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో పార్టీ శ్రేణుల కరతాళ ధ్వనులతో పార్టీ కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. అధిక సంఖ్యలో వచ్చిన అభిమానులు ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వెలుగొందాలని ఆశీర్వదించారు. పూలమాలలతో దుశ్శాలువాలతో గజమాలతో కేకులతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పండగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ బీద రవిచంద్ర సారథ్యంలో నడవడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఈసారి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి తనకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి వంశాభిమానులు పాల్గొన్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



పేరుకుపోయిన చెత్త

పడకేసిన పారిశుధ్యం

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి విడవలూరు

విడవలూరు మండల కేంద్రం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎటుచూసినా చెత్తకుప్పలతో నిండిపోయింది. పంచాయతీ పరిధిలో ఎవరు పట్టించుకోకపోవడంతో బస్టాండ్ సెంటర్లోని దుకాణదారులు చెత్తను రోడ్డుపై వేస్తునడంతో రోడ్డుకి ఇరువైపులా ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు అంటున్నారు. ఈ చెత్త వలన దోమలు పందులు బెడదా ఎక్కువ అవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు బస్టాండ్ సెంటర్‌లో చెత్తను తొలగించి పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎవరి ధీమా వారిదే..!

- కందుకూరు గెలుపు పై ఎవరిఅంచనాలు వారివే

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికల గెలుపుపై ప్రధాన పార్టీలు గెలుపు గుర్రం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇటు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ,అటు ప్రతిపక్ష కూటమి అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు పై ధీమాగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 2,27,048 ఓట్లు ఉన్నాయి. వీటిలో 1,86,611 ఓట్లు పోలయ్యాయి అంటే దాదాపు 84శాతం మంది ఓటర్లు శాసనసభ్యుడిని ఎన్నుకునేందుకు ఓటు వేశారు. కందుకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రజలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. కందుకూరు పట్టణం తరువాత నియోజకవర్గంలో ఐదు మండలాల్లోని ప్రజలు ఉత్సహంగా ఓటింగ్‌లో పాల్గోన్నారు. కందుకూరు పట్టణం తరువాత నియోజక



వర్గంలో ఈ రెండు మండలాలలోనే ఓటర్లు అత్యధికులు ఉన్నారు. కందుకూరు మున్సిపాలిటీలో మొగ్గు ఏ వైపు ఉందో ఎవరికి అర్థం కావటం లేదు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇంటూరి నాగేశ్వరరావు, బుర్రా మధుసూదన యాదవులు కందుకూరు మున్సిపాలిటీలో తమకే ఆధిక్యం వస్తుందంటూ దీమాగా ఉన్నారు. కందుకూరు మున్సిపాలిటీలో సాంప్రదాయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కె ఆదిక్యత ఉంటూ వస్తుంది. గత శాసనసభ ఎన్నికల్లోను కందుకూరు మున్సిపాలిటీ ఓటర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చెప్పారు. ఈసారి మొగ్గు తమ వైపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ నేతలు అంటుండగా కాదు కాదు తమ వైపు ఉంది అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఢంఖాభజాయిస్తున్నారు. ఉలవపాడు. గుడ్లూరు మండలాల్లోనూ ఆధిక్యత విషయంపై రెండు పార్టీల మధ్య బిన్నా అభిప్రాయాలు ఉన్నాయి. ఆ రెండు మండలాలలో ఏడు నుంచి ఎనిమిది వేల ఓట్ల ఆధిక్యత తమకే వస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు నమ్మకంతో ఉన్నారు. మొత్తమ్మీద ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిది అనే అంశంపై ఎలాంటి స్పష్టత రావడం లేదు. ఏ పార్టీకి ఆ పార్టీ వారు తామే గెలుస్తామని లెక్కలు వేసుకుంటున్నారు.

'ఉదయగిరి' ప్రజలకు మేకపాటి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండుటెండలను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని ఓటు వేయడం సంతోషదాయకమని నియోజకవర్గ ప్రజలకు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆయన తనయుడు అభినవ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఎన్నడూ లేని విధంగా 83.64శాతం ఓట్లు వినియోగించుకోవడం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో మహిళల కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడంపై మహిళలు స్వచ్ఛందంగా వచ్చి ఓటు అనే ఆయుధంతో వారి ఓట్లను సద్వినియోగం చేసుకున్నారన్నారు. అందుకు నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

'శ్రీ నేతాజీ' విద్యార్థుల ఘనవిజయం

ప్రజాశక్తి-నెల్లూరు











నెల్లూరు నగరం విజయమహల్ దగ్గర ఉన్న శ్రీనివాస అగ్రహారంలోని శ్రీ నేతాజీ ఎంఎస్ఆర్ పైలెట్ హైస్కూల్ అండ్ కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థులు ఎపిఆర్‌జెసిలో సీటు సాధించారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఏప్రిల్ 25న జరిగిన ఎ.పి.ఆర్.జె.సి. ప్రవేశ పరీక్షల్లో తమ విద్యార్థులు ఘన విజయం సాధించి ఎపి గురుకుల కళాశాలలో అయిదుగురు విద్యార్థులు సీటు సాధించడం చాలా అభినందనీయమని పాఠశాల నిర్వాహకులు విద్యారత్నం నేతాజీ విద్యాసంస్థల చైర్మన్ ఎం వి నేతాజీ సుబ్బారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇంతటి ఘనవిజయం సాధించడంలో సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాల ఎంపికైన తమ విద్యార్థులు షేక్.సాయి కిరణ్ ర్యాంకు 79, కె.నరసింహ చాణిక్య ర్యాంకు 358, యు.వెంకట దిలీప్ ర్యాంకు 607, బి ఉమేష్ చంద్ర ర్యాంకు 636, పి.వికాస్ ర్యాంకు 802 రాష్ట్రస్థాయిలో తమ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ర్యాంకులు సాధించడం చాలా అభినందియమన్నారు.

విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు అమ్మకం

- వీటి వాడకం వల్ల ఎన్నో అనర్థాలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రభుత్వాలు పలు రకాల వస్తువులను వాడకూడదు అంటూ నిషేధ ప్రకటనలు చట్టాలు చేసినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ లేదు. ఉదాహరణకు పాలిథిన్ కవర్లు వాడడం వల్ల ఆరోగ్యాన్ని మనమే పాడు చేసుకుంటున్నాం. మనిషి నిజజీవితంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం సర్వసాధారణమైంది. కొనుగోలు చేసిన ప్రతీ వస్తువును ఇంటికి తీసుకెళ్లాలన్నా ప్లాస్టిక్ కవర్లను ఆశ్రయిస్తున్నారు. నేటికీ ప్రతి దుకాణంలో వ్యాపార బండలపై పాలిథిన్ క్యారీ బ్యాగులను వినియోగించిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వీటిని వాడటంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని తెలిసి కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. అధికారులతో పాటు ప్రజలు పాలిథిన్ కవర్ల వాడకంపై ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉంది. వీటి వల్ల కేన్సర్ సోకే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బ్యాగుల్లో క్యాన్సర్ కారక రసాయనపదార్థం ఉంటుంది. ఈ కవర్లలో తీసుకువచ్చే పదార్థాలు తినడం వల్ల కేన్సర్ కణాలు శరీరంలో తయారవుతాయని వైద్యులు చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రకృతిలోని గాలి నీరు మట్టి వంటి వాటికి పాలిథిన్ కవర్ల వల్ల తీవ్ర ముప్పు ఏర్పడుతుంది.



పేరుకుపోయిన పాలిథిన్ కవర్ల చెత్త

ప్రజలు వాడు వేసిన క్యారీ బ్యాగుల నుంచి ప్రమాదమైన డయాక్సిన్ విడుదలై శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్ల నుండి వచ్చే విషవాయువుల వల్ల మనిషిలో ఎదుగుదల చిన్నపిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి కంటి చూపు వినికిడి లోపం తగ్గుతుంది.

'కావలి' ప్రజలకు కావ్యక్రిష్ణారెడ్డి ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి

ఎండను సైతం లెక్క చేయక పెద్దఎత్తున తరలివచ్చి, క్యూ లైన్‌లో బారులు తీరి, ఎంతో సమయం వేచి ఉండి కావలి అభివృద్ధి చెందాలి.. అరాచక పాలన పోవాలి.. అనే ఒకే ఒక లక్ష్యంతో తనపై నమ్మకంతో టిడిపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని టిడిపి అభ్యర్థి దగ్గుమాటి (కావ్యా) వెంకటకృష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన కూటమి నాయకులు, వారి మార్గదర్శకంలో నడిచి విజయానికి చేరువ చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ప్రజలందరి సహకారంతో కావలి అభివృద్ధికి కృషి చేస్తానని, కావలికి కాపు కాస్తానని తెలియజేస్తున్నానన్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో పోలైన ఓట్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోలైన ఓట్ల వివరాలు.

నియోజకవర్గంలోనే మొత్తం పోలింగ్ కేంద్రాలు 278 – పురుషులు 105815- స్త్రీలు 109578 ఇతరులు 08 ఓట్ల సంఖ్య 215401 – పురుషులు 88854- స్త్రీలు 90974 ఇతరులు 01 మొత్తం ఓట్ల సంఖ్య 179829- 83.49శాతం పోలయ్యాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాల వారీగా పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి.

మర్రిపాడు
పోలింగ్ కేంద్రం : 1-43
పురుషులు 17662 స్త్రీలు 17699 – ఇతరులు 3 మొత్తం 3,5364 మొత్తం పోలైన ఓట్లు 35364 పురుషులు 14366 – స్త్రీలు 14555 ఇతరులు–0 28921 – 81.78 శాతం పోలయ్యాయి.

అనంతసాగరం : పోలింగ్ కేంద్రాలు 44-89
పురుషులు-17688- స్త్రీలు18011- ఇతరులు – 03 ఓటర్లు 35702- పురుషులు 14693- స్త్రీలు15064 ఇతరులు01 మొత్తం ఓట్లు29758 83.35 శాతం ఓట్లు పోలయ్యాయి.

ఆత్మకూరు : పోలింగ్ కేంద్రాలు 90-153
పురుషులు 25694, స్త్రీలు 27286 ఇతరులు 01 ఓట్లు 52981 పురుషులు 20894 స్త్రీలు 22000 ఇతరులు 0 మొత్తం ఓట్లు 42894 80.96శాతం ఓట్లు పోలయ్యాయి.

అనుమసముద్రంపేట : పోలింగ్ కేంద్రాలు 154-191
పురుషులు 13557, స్త్రీలు 14086 ఇతరులు 0 ఓట్లు 27643 పురుషులు 11705 స్త్రీలు 11669 ఇతరులు 0 మొత్తం ఓట్లు 23374 – 84.56శాతం ఓట్లు పోలయ్యాయి.

సంగం : పోలింగ్ కేంద్రాలు 192-238
పురుషులు 17354 స్త్రీలు 18469 ఇతరులు 01 ఓట్లు సంఖ్య 35824- పురుషులు 14803 స్త్రీలు 15407 ఇతరులు 01 మొత్తం ఓట్లు సంఖ్య 30210, 84.33 శాతం ఓట్లు పోలయ్యాయి.

చేజర్ల : పోలింగ్ కేంద్రాలు 239-278
పురుషులు 13860- స్త్రీలు 14027 ఇతరులు 0 ఓట్లు సంఖ్య, 27887- పురుషులు 12393- స్త్రీలు 12279 – ఇతరులు 0 మొత్తం ఓట్లు సంఖ్య 24673, 88.47 ఓట్లు పోలయ్యాయి.



వేలం నిర్వహిస్తున్న అధికారి

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 1009 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 878 పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 109 పొగాకు బేళ్లను తిరస్కరించారు. వీటిలో ఎన్‌బి 52 ఆర్ఆర్ 04సిఆర్ 53ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 22పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.299 కాగా కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.262.28 నమోదు కాగా, వేలంలో 17మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

కోవూరులో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండల కేంద్రంలోని బజార్ సెంటర్‌లో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. కూరగాయాల మార్కెట్ వద్ద కుళ్లిన కూరగాయాలు, వేయడంతో దుర్గంధం వెదజల్లుతుంది. దాంతో మార్కెట్‌కు వచ్చే వాళ్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు అంటున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

'చేజర్ల'లో పోలైన ఓట్ల వివరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలంలో మొత్తం ఓటర్లు 27,887 మంది ఉన్నారు. పోలైన ఓట్లు 24,634 కాగా 88.59 శాతం నమోదయింది.

చేజర్ల మండలంలో పోలింగ్ కేంద్రాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.

పోలింగ్ కేంద్రం నెంబర్ : 239- కోటితీర్థం గ్రామం.. మొత్తం ఓటర్లు 547, పోలైన ఓట్లు 506. 92.33 శాతం నమోదు అయింది.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 240 – తూర్పుకంభంపాడు గ్రామం మొత్తం ఓటర్లు 735.. పోలైన ఓట్లు 652. ..లి
పోలింగ్ కేంద్రం నెంబర్ : 241 – మొత్తం ఓటర్లు 640.. పోలైన ఓటర్లు 562, శాతం 89.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 242 – మడపల్లి గ్రామం మొత్తం ఓటర్లు 869, పోలైన ఓట్లు 763.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 243 – మడపల్లి గ్రామం 886, పోలైన ఓట్లు 779 శాతం 87.00.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 244 – ఉలవపల్లి గ్రామం మొత్తం ఓటర్లు 615, పోలైన ఓట్లు 569, శాతం..92.5.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 245 – పాతపాడు గ్రామం.. మొత్తం ఓటర్లు 777, పోలైన ఓటర్లు 679. శాతం 87.39.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 246. పెరమాళ్ళపాడు గ్రామం మొత్తం ఓటర్లు 501, పోలైన ఓటర్లు 461, శాతం 92.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 247 – గ్రామం పేరు పెళ్లేరు.. మొత్తం ఓటర్లు 531, పోలైన ఓటర్లు 433, శాతం.81.54.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 248 – గ్రామంపేరు పుల్లనీళ్లపల్లి మొత్తం ఓటర్లు 460, పోలైన ఓటర్లు 417.
పోలింగ్ కేంద్ర నెంబర్ : 249 – గ్రామం పేరు తూర్పుపల్లి మొత్తం ఓటర్లు 723, పోలైన ఓటర్లు..646.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 250 – గ్రామంపేరు మాముడూరు మొత్తం ఓటర్లు 1039, పోలైన ఓట్లు 880.
పోలింగ్ కేంద్రం నెంబర్. : 251 – గ్రామం పేరు మాముడూరు మొత్తం ఓటర్లు 698, పోలైన ఓట్లు..636.
పోలింగ్ కేంద్రం నెంబర్ 252 : గ్రామంపేరు ఎస్ జి అగ్రహారం మొత్తం ఓటర్లు 511, పోలైన ఓట్లు 477.
పోలింగ్ కింద నెంబర్ : 253 – గ్రామంపేరు పాతపాడు, మొత్తం ఓటర్లు 592, పోలైన ఓట్లు 527.
లిపోలింగ్ కేంద్రం నెంబర్ : 254 – గ్రామంపేరు పాతపాడు మొత్తం ఓటర్లు.. 778.. పోలిన ఓట్లు..710.
లిపోలింగ్ కేంద్రం నెంబర్ 255.. గ్రామం పేరు గొల్లపల్లి.. మొత్తం ఓటర్లు.. 696.. పోలైన ఓట్లు..643.. శాతం..92.39..
లిపోలింగ్ కేంద్రం నెంబర్..256.. పాడేరు గ్రామం.. మొత్తం ఓటర్లు..962.. పోలైన ఓటర్లు..848..
లిపోలింగ్ కేంద్రం నెంబర్..257.. గ్రామం పేరు వావిలేరు.. మొత్తం ఓటర్లు..632.. పోలైన ఓటర్లు..594..
లిపోలింగ్ కేంద్రం నెంబర్..258.. గ్రామం పేరు వావిలేరు.. మొత్తం ఓటర్లు..1120.. పోలైన ఓటర్లు..990.
లిపోలింగ్ కేంద్ర నెంబర్..259.. గ్రామం పేరు ఆదూరుపల్లి.. మొత్తం ఓటర్లు..724.. పోలైన ఓట్లు..651..
లిపోలింగ్ కేంద్రం నెంబర్..260.. గ్రామం పేరు ఆదూరుపల్లి.. మొత్తం ఓటర్లు..679.. పోలైన ఓటర్లు..589..
లిపోలింగ్ కేంద్రం నెంబర్..261.. గ్రామం పేరు చిత్తలూరు.. మొత్తం ఓటర్లు..1035.. పోలైన ఓటర్లు..939..
లిపోలింగ్ కింద నెంబర్..262.. గ్రామం పేరు బోడిపాడు.. మొత్తం ఓటర్లు..799.. పోలైన ఓటర్లు..689..
లిపోలింగ్ కేంద్ర నెంబర్..263.. గ్రామం పేరు చేజర్ల.. మొత్తం ఓటర్లు..746.. పోలైన ఓట్లు..623.
లిపోలింగ్ కేంద్రా నెంబర్..264.. గ్రామం పేరు చేజర్ల.. మొత్తం ఓటర్లు.. 678.. పోలైన ఓట్లు..560.
పోలింగ్ కేంద్రం నెంబర్..265.. గ్రామం పేరు చేజర్ల.. మొత్తం ఓటర్లు..1032.. పోలైన ఓట్లు..829.
పోలింగ్ నెంబర్ : 266 – యనమదల గ్రామం.. మొత్తం ఓటర్లు.. 595.. పోలైన ఓట్లు..556.. శాతం..93.45.
పోలింగ్ కేంద్రం నెంబర్..267.. గ్రామం పేరు బిల్లుపాడు. మొత్తం ఓటర్లు..468.. పోలైన ఓటర్లు..426.
పోలింగ్ కేంద్రం నెంబర్..268.. గ్రామం పేరు కాకివాయి.. మొత్తం ఓటర్లు..705.. పోలైన ఓట్లు..571.
పోలింగ్ కేంద్రం నెంబర్..269.. గ్రామం పేరు.. కాకివాయి మొత్తం ఓటర్లు..588.. పోలైన ఓటర్లు..474.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 270 – గ్రామంపేరు నాగులవెల్లటూరు మొత్తం ఓటర్లు 779, పోలైన ఓట్లు 679.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 271 – గ్రామంపేరు నాగులవెల్లటూరు మొత్తం ఓటర్లు 788, పోలైన ఓట్లు..688.
పోలింగ్ కేంద్ర నెంబర్ : 272 – గ్రామం పేరు కే ఎన్ పల్లి మొత్తం ఓటర్లు 649, పోలైన ఓట్లు..587.
పోలింగ్ కేంద్రా నెంబర్..273.. గ్రామం పేరు కే ఎన్ పల్లి.. మొత్తం ఓటర్లు..648.. పోలైన ఓటర్లు 592..
పోలింగ్ కేంద్రం నెంబర్..274.. గ్రామం పేరు నెర్నూరు మొత్తం ఓటర్లు 223, పోలైన ఓట్లు..190.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 275 – గ్రామం పేరు ఏటూరు మొత్తం ఓటర్లు 640, పోలైన ఓట్లు 576.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 276 గ్రామంపేరు టిఎన్ పల్లి మొత్తం ఓటర్లు 331 పోలైన ఓట్లు..294.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 277 – గ్రామం పేరు ఎన్వి కండ్రిక మొత్తం ఓటర్లు 942, పోలైన ఓట్లు 856.
పోలింగ్ కేంద్రం నెంబర్ : 278 గ్రామం పేరు గాలిపాలెం మొత్తం ఓటర్లు 526, పోలైన ఓట్లు 486.

'ఉదయగిరి'లో 83.64 శాతం ఓటింగ్

ప్రజాశక్తి-ఉదయగిరి

గత 2014 – 2019 ఎన్నికల కన్నా 2024 సోమవారం జరిగిన ఎన్నికలు 83.64 శాతం అధికంగా ఓట్లు నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాల్లో 323 ఎన్నికల బూత్‌లలో 83.64 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 2లక్షల 41 వేల677 ఓట్లు ఉండగా అందులో 2లక్షల ఒక వెయ్యి 568 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పెద్దసంఖ్యలో ఓటర్లు పోలింగ్ బూత్ల వద్ద బారులు తీరి ఓటుహక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురవడంతో ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనలేకపోయారు కొన్ని ఎన్నికల కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలగడంతో ఎన్నికల అధికారులు సెల్ ఫోన్ వెలుతురులో తమ విధులు



నిర్వహించి ఈవిఎంలకు సీల్ వేశారు. మరికొన్ని ప్రాంతాలలో జనరేటర్‌తో రాత్రి 11.15 నిమిషాల వరకు కొనసాగించారు. అక్కడక్కడ స్వల్ప ఇరు పార్టీలకు వాగ్వాదం చోటుచేసుకోగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగుండా సిఐ గిరిబాబు జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రశాంతంగా ఓట్లు ముగియడంతో పోలింగ్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.